
వరద బాధితులకు నిత్యావసరాలతో కూడిన వాహనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

## రెడ్‌క్రాస్ సేవలు ప్రశంసనీయం

- కలెక్టర్ నారాయణరెడ్డి

నీలగిరి, సెప్టెంబర్ 16 : ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలతో పాటు మన రాష్ట్రంలోనూ రెడ్‌క్రాస్ సంస్థ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలో వరద బాధితులకు నల్లగొండ జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న వాహనాన్ని సోమవారం కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవాలనే ఆలోచన గొప్పదన్నారు. రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ 300 కుటుంబాలకు సరిపడా రూ.4లక్షల విలువ గల నిత్యావసరాలు, వంట సామగ్రి, బట్టలు, బెడ్‌షీట్స్, టార్పాలిన్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మందడి నర్సిరెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ పుల్లారావు, కోశాధికారి మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు ఖమ్మంపాటి కోటేశ్వర్‌రావు, సరస్వతి, బుక్క ఈశ్వరయ్య, మిర్యాల యాదగిరి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, సెప్టెంబర్ 16 : మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆర్‌అండ్‌బీ, ఎక్సైజ్‌శాఖ అధికారలుతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డు నిర్మాణం పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, పనులు చేపట్టే సమయంలో ఏవైనా సమస్యలు వస్తే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గంలో గంజాయి, బెల్ట్ దుకాణాలను నియంత్రించాలని ఎక్సైజ్‌శాఖ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు మండల కేంద్రంలోని వైన్స్ షాపులను తనిఖీ చేశారు. బెల్ట్ షాపులను పూర్తిస్థాయిలో నిర్మూలించిన గుండ్లోరిగూడెం గ్రామాభివృద్ధికి రూ.10లక్షలు మంజూరు చేశారు. అంతకు ముందు వినాయక విగ్రహాలవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ సత్యనారాయణరెడ్డి, డీఈ సుధాకర్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ సంతోశ్,

చండూరు, నాంపల్లి సీఐలు కరుణానాయక్, నందిగామ సైదులు, ఎక్సైజ్ ఎస్ఐ స్వాతి పాల్గొన్నారు.

## ఎస్‌ఎల్‌బీసీ సొరంగాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బాలూనాయక్


ఎస్‌ఎల్‌బీసీ సొరంగాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట, సెప్టెంబర్ 16 : ఎస్‌ఎల్‌బీసీ సొరంగ మార్గం పనులను సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి ఎస్‌ఎల్‌బీసీ సొరంగమార్గం పనులను పరిశీలించనున్నట్లు తెలిపారు. అనంతరం హెలిప్యాడ్ ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయన వెంకట మాజీ ఎంపీపీ ఏడుపుల గోవిందుయాదవ్, నాయకులు ఉన్నారు.

## మాజీ వార్డు సభ్యుడికి మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ


రామును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ(వేములపల్లి), సెప్టెంబర్ 16: వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు బంటు రాము అనారోగ్యంతో ఇటీవల హైదరాబాద్‌లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సోమవారం వారి ఇంటికి వెళ్లి రామును పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకకులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్, కట్టా మల్లేశ్‌గౌడ్, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, నాగరాజు, పుట్టల సందీప్, యుగంధర్, వేణు ఉన్నారు.

## బీఆర్‌ఎస్ కార్యకర్త కుటుంబానికి నోముల భగత్ పరామర్శ


నారాయణరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా, సెప్టెంబర్ 16 : అనుముల మండలం కేకే కాల్వ గ్రామానికి చెందిన గోగు వెంకటయ్య తల్లి లింగమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సోమవారం గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మాలె వెంకట్‌రెడ్డి, బూర్గు వెంకటేశ్వర్లు ఉన్నారు.

### ఆర్‌ఎంపీ కుటుబానికి..

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు చింతల నారాయణరెడ్డి ఇటీవల మృతిచెందాడు. మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ సోమవారం వారి ఇంటికి వెళ్లి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, నాయకులు అనుముల సుధాకర్‌రెడ్డి, జాల సత్తయ్యయాదవ్, రాంబాబు, నాగయ్య, ఎల్లయ్య, అంజయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**ప్రకటన**

నా క్లయింటు అయిన వరికుప్పల భగవంతు, తండ్రి జంగయ్య, వయసు 35 సం॥, వృత్తి: వ్యాపారము, నివాసం ఇ.నెం. 3-77/4, కొండమల్లేపల్లి గ్రామం & మండలం, నల్లగొండ జిల్లా గారు ఇచ్చు ప్రకటన ఏమనగా నేను ఖరీదు చేసినటువంటి ఖాళీ స్థలం యొక్క ఒరిజినల్ విక్రయ దస్తావేజు నం.7861/2024, దాని యొక్క లింకు విక్రయ దస్తావేజులు & హక్కు విడుదల దస్తావేజు నెంబర్స్. 6825/2009, Dated:12-10-2009, 3863/2013 Dated: 15-04-2013 & 5678/2024, dated: 09-07-2024 SRO-Devarakonda ద్వారా సంక్రమించినవి. ఇట్టి లింకు దస్తావేజులు ఇంటి నుండి బస్‌స్టాండుకు వెలుచుండగా మార్గమధ్యములో పోయినవి, ఇట్టి విషయమై దేవరకొండ పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు నమోదు చేసినారు సదరు ఆస్థి యొక్క వివరములు ఖాళీ స్థలం ప్లాట్ నం.33, సర్వే నం.159/^B1 & 159/^C2, విస్తీర్ణం 120.00 చదరపు గజములు=100.355 చదరపు మీటర్లు కొలుము నతలపడు, కొండమల్లేపల్లి గ్రామం & మండలం, నల్లగొండ జిల్లాసదరు ఆస్థి యొక్క హద్దులు ఉత్తరం: ప్లాట్ నం.34, ఇల్లు, దక్షిణం: ప్లాట్ నం.32, తూర్పు: ప్లాట్‌నం.42, పడమర:21.00 వైడ్ ఇంటర్నల్ రోడ్డు, ఎవ్వరికైనను పై దస్తావేజులు దొరికినచో నా క్లైంటుకు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంత్రములున్నచో తగిన ఆధారములతో (7) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.

సం/- నాంపల్లి చంద్రశేఖర్
న్యాయవాది & నోటరీ
ఇంటి నం.6-2-439/1, శ్రీనగర్ కాలనీ,
నల్లగొండ-508001, తెలంగాణ,
సెల్: 9440422393
నల్లగొండ
తేది:16-09-2024

## బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా రమేశ్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 16 : బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఎడ్ల రమేశ్ నియమితులయ్యాడు. సోమవారం మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ చేతులమీదుగా ఆయన నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గంగమ్మ ఒడికి గణనాథుడు

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణేశ్ నిమజ్జనం
- నయనానందకరంగా శోభాయాత్ర
- ఉత్సాహంగా పాల్గొన్న యువత, మహిళలు
- భారీగా పోలీస్ బందోబస్తు



దేవరకొండలో నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్, మిర్యాలగూడలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

రామగిరి, సెప్టెంబర్ 16: తొమ్మిది రాత్రులు పూజలందుకున్న గణనాథుడికి జిల్లా ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర కనుల పండువగా సాగింది. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో భక్తులు ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో వినాయక విగ్రహాన్ని ఉంచి బ్యాండ్ బాజాలతో పాటు, యువతీ యువకుల నృత్యాలు, కోలాటాలు, భజనల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

### 1వ నంబర్ విగ్రహం వద్ద పూజలు

నల్లగొండలోని పాతబస్తి హనుమాన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన 1వ నంబర్ వినాయక విగ్రహం వద్ద రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఏఎస్పీ రాములునాయక్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్ గౌడ్, ఆర్డీఓ రవి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కర్నాటి విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేశ్, తాసీల్దార్ శ్రీనివాస్, వివిధ పార్టీల నేతలు, పీస్ కమిటీ సభ్యులు, ఉత్సవకమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలో 750కి పైగా విగ్రహాలు, 350కిపైగా చిన్న విగ్రహాలు నిమర్జనానికి తరలించారు.

### ఎమ్మెల్యే బీఎల్ ఆర్ పూజలు

మిర్యాలగూడ : పట్టణంలోని రెడ్డికాలనీ కోదండ రామాలయంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నిమజ్జనాన్ని భక్తులు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, పైడిమర్రి నరసింహారావు, మందడి రవీందర్‌రెడ్డి, తాళ్ల వెంకట్‌రెడ్డి, రంగా శ్రీధర్, పైడిమర్రి సురేశ్, గార్లపాటి పండిత్‌రెడ్డి, పాదూరు ఇంద్రసేనారెడ్డి, పుట్టా దయాకర్‌రెడ్డి, బొజ్జ మోహన్‌రెడ్డి, మోహన్‌రాంరెడ్డి, బండారు నరసింహ పాల్గొన్నారు.


హాలియా : వినాయకుడి పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

### ఎమ్మెల్యే బాలూనాయక్ పూజలు

చందంపేట/కొండమల్లేపల్లి : దేవరకొండ, కొండమల్లేపల్లి మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల వద్ద ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ , నాయకులు నాయిని మాధవరెడ్డి, ఎంఏ సిరాజ్‌ఖాన్, ఊట్కూరి వేమన్‌రెడ్డి, పస్నూరి యుగేంధర్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే భగత్ పూజలు

హాలియా : హాలియాతో పాటు మండలంలోని పులిమామిడి, కేకే కాల్వ, మర్లగడ్డగూడెం గ్రామాల్లో వినాయక విగ్రహాల వద్ద మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మాలే వెంకట్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నల్లగొండ సుధాకర్, యూత్ అధ్యక్షుడు కొల్లు కృపాకర్‌రెడ్డి, కోటిరెడ్డి, శేఖర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, శివ, లింగమ్మ, మహేశ్, హరీశ్, రాంబాబు పాల్గొన్నారు.

### రూ.2 లక్షలు పలికిన లడ్డూ

హాలియా : హాలియాలోని అనన్య గ్రేటెడ్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం వినాయకుడి లడ్డూ వేలం నిర్వహించారు. మండలంలోని మదారిగూడెం గ్రామానికి చెందిన రిక్కల జానరెడ్డి, పద్మ దంపతులు రూ. 2,01,116కు వేలం పాడి లడ్డూను దక్కించుకున్నారు.

నల్లగొండ సిటీ : కనగల్ మండలం కురంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రాగిబావిగూడెంలో గణేశ్ లడ్డూ వేలం పాటలో గ్రామానికి చెందిన శీలం నర్సిరెడ్డి రూ.60.116కు పాడి దక్కించుకున్నారు.

### కృష్ణానదిలో నిమజ్జనాలు

నందికొండ : నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని సమ్మక్కసారక్క సమీపంలోని పుష్కరఘాట్ వద్ద కృష్ణానదిలో వినాయక నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. గతంలో పైలాన్‌కాలనీ కొత్త వంతెన వద్ద నిమజ్జనాలు చేసే వారు, అయితే ఆ ప్రాంతంలో అధికారులు నిమజ్జనానికి అనుమతించక పోవడంతో చుట్టు పక్కల గ్రామాల వారు కూడ హిల్‌కాలనీలోని పుష్కరఘాట్ వద్దనే నిమజ్జనం చేపడుతున్నారు. కృష్ణానదిలోకి వెళ్లి విగ్రహాలను నిమజ్జనం చేయడం బాగుందని భక్తులు చెబుతున్నారు. నిమజ్జనానికి ఆటకం కలుగకుండా అధికారులు క్రేన్ ఏర్పాటు చేశారు.

### పార్వతీపురంలో వెల్లివిరిసిన మతసామరస్యం

నిడమనూరు : మండలంలోని పార్వతీపురం గ్రామంలో సోమవారం గణేశ్ మండపం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కుల మతాలకు అతీతంగా షేక్ శంషుద్దీన్, చాందిని దంపతులు పాల్గొన్నారు. ఇతర మతస్తుల మనోభావాలను పరస్పరం గౌరవించుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజెప్పేందుకే తాము పూజల్లో పాల్గొన్నట్లు దంపతులు తెలిపారు.


నల్లగొండలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో పూజల్లో పాల్గొన్న భక్తులు


నల్లగొండలోని వినాయక టెంపుల్ వద్ద శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


నల్లగొండ :న్యూ తిరుమలనగర్‌లో గణేశ్ శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు


చండూరు : మండల కేంద్రంలో వినాయక నిమజ్జనంలో కోలాటం ఆడుతున్న మహిళలు


కట్టంగూర్ మండలం మునుకుంట్లలో వినాయక నిమజ్జనంలో కోలాటం వేస్తున్న భక్తులు


నార్కట్‌పల్లి : గణనాథుడిని నిమజ్జనం కోసం ఊరేగింపుగా తీసుకెళ్తున్న దేవాలయ సిబ్బంది


నల్లగొండలో వినాయక శోభాయాత్రలో పాల్గొన్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చాడ కిషన్‌రెడ్డి


అనుముల మండలం అలీనగర్ వద్ద సాగర్ ఎడమ కాల్వలో విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న సిబ్బంది


నల్లగొండలోని శాంతినగర్‌లో భారీ గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు


నల్లగొండలోని చైతన్యపురి కాలనీలో కోలాటం వేస్తున్న మహిళలు


నల్లగొండ రవీంద్రనగర్‌లో నిమజ్జనంలో భాగంగా యువతులు, కాలనీవాసుల నృత్యాలు


నల్లగొండలోని రాక్‌హిల్స్ కాలనీలో నృత్యం చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు


జిల్లా కేంద్రలోని వీటీ కాలనీలో శోభాయాత్రలో భాగంగా కోలాటం వేస్తున్న మహిళలు


నల్లగొండలోని శ్రీనగర్ కాలనీలో విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న కాలనీవాసులు


నల్లగొండలోని విద్యానగర్ కాలనీలో వినాయక నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న స్థానికులు


నల్లగొండలోని డాక్టర్స్ కాలనీలో వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకెళ్తున్న కాలనీవాసులు


నిడమనూరు : పార్వతీపురంలో గణేశ్ మండపం వద్ద పూజల్లో పాల్గొన్న ముస్లిం దంపతులు


నల్లగొండ శివారులోని వల్లభరావు చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి


నల్లగొండలోని సూర్యవంశీ కాలనీలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాలనీవాసులు

## తెలంగాణ సాయుధ పోరాటంతోనే వెట్టి నుంచి విముక్తి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 16 : తెలంగాణ సాయుధ పోరాటంతోనే ప్రజలు వెట్టి నుంచి విముక్తి పొందారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులను స్మరిస్తూ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శౌర్య యాత్ర ఆదివారం రాత్రి మండలంలోని అప్పాజిపేటకు చేరింది. ఈ సందర్భంగా పోరాటయోధుడు ఎర్రబోతు రామిరెడ్డి స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. అమరవీరుల వారసత్వాన్ని ముందుకు తీసుకుపోయేందుకు సీపీఎం కృషి చేస్తుందన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కట్టా నరసింహ, జిల్లా నాయకులు పాలడుగు నాగర్జున, ఎర్రబోతు రాంరెడ్డి సతీమణి సక్కుబాయమ్మ, కుమారుడు భాస్కర్‌రెడ్డి, పి.నరసింహారెడ్డి, కొండ అనూరాధ, పార్టీ మండల కార్యదర్శి నలప రాజు సైదులు, పీఎన్ఎమ్ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, పోల సత్యనారయణ పాల్గొన్నారు.

## కట్టంగూర్ మాజీ సర్పంచ్ జానయ్యగౌడ్ మృతి



కట్టంగూర్, సెప్టెంబర్ 16 : కట్టంగూర్ మాజీ సర్పంచ్ యర్కల జానయ్యగౌడ్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. జానయ్యగౌడ్ 1995 నుంచి 2001 వరకు కట్టంగూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పని చేశారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జానయ్య మృతికి మాజీ ప్రజాప్రతినిధుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరెల్లి రామచంద్రయ్యతో పాటు వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు.

## ఆటోను ఢీకొన్న టాటాఏస్ .. ముగ్గురికి గాయాలు

**క్షతగాత్రులను ఎస్కార్ట్ వాహనంలో ఆస్పత్రికి తరలించిన కలెక్టర్,ఎస్పీ**


ఆటోలోని వారిని బయటికి తీసేందుకు సాయం చేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ పవార్

నల్లగొండ సిటీ, సెప్టెంబరు16: కనగల్ మండలం తేలకంటిగూడెం టోల్‌గేట్ వద్ద ఆటోను వెనుక నుంచి టాటా ఏస్ వాహనం ఢీకొట్టింది. దాంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో హాలియా నుంచి నల్లగొండకు వస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తమ వాహనాలు ఆపి ఘటనా స్థలానికి వచ్చారు. ఆటోలోంచి క్షతగాత్రులను బయటకు తీసిన అనంతరం గాయపడిన ముగ్గురిని పోలీస్ ఎస్కార్ట్ వాహనంలో నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కనగల్ ఎస్ఐ విష్ణు తెలిపారు.

### ప్రజాపాలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి : తాసీల్దార్

త్రిపురారం, సెప్టెంబర్ 16: నేడు నిర్వహించే ప్రజాపాలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తాసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీఓ విజయకుమారి ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 9 గంటలకు జరిగే జాతీయ పతాకావిష్కరణలో పాల్గొనాలని కోరారు.